www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

**సర్ మ్యాపింగ్ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని సూచించిన అడివప్ప గౌడ్**

**కౌతాళం,జూన్20.అక్షర టైమ్స్:-** కౌతాళం మండల పరిధిలోనే వల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని బూత్ నెంబర్ 13,14 లోశనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడివప్ప గౌడ్ మాట్లాడుతూ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మరియు నమోదవుతున్న వివరాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సంఘం నిబంధనలు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. సర్ 2025 కార్యక్రమం విజయవంతంగా అములు కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కచ్చితమైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా సమాచారాన్ని జాగ్రత్తగా ధ్రువకరించాలని సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాటు లేకుండా పనులను పూర్తి చేసి ఓటర్ జాబితా సమగ్రతను కాపాడాలని సూచించారు. సర్ 2025 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, వేరే ప్రాంతాలకు మారిన మరియు డూప్లికేట్ ఓటర్ల వివరాలను కూడా పరిశీలిస్తారని తెలిపారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు ఓటర్లు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలిస్తారని తెలిపారు.ఓటర్లు ఏన్యూమీరేషన్ ఫారం ను తీసుకున్న తర్వాత తమ గుర్తింపు కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోను ఇచ్చి అవసరమైన



సమాచారం సంబంధిత పత్రాలను బిఎల్వోలకు అందించి, ప్రజలు పూర్తి సహకారం అందించాలని అడివప్ప గౌడ్ సూచించారు.సర్ మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి, సంబంధిత అధికారులకు అందజేస్తారని, ఇదే సర్ యొక్క ఉద్దేశమని అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ములు, బూత్ లెవెల్ అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మరియు బద్వేల్ నియోజకవర్గ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జూన్20.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను బద్వేల్ పట్టణంలోని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మరియు బద్వేల్ నియోజకవర్గ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి , బద్వేల్ నియోజకవర్గ నాయకులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి నారా భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత, విద్యా అభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సమాజ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ నాయకులు, కూటమి నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నారా భువనేశ్వరి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ శాసన సభ్యులు, పబ్లిక్ అకౌంట్ కమిటి మాజీ చైర్మెన్, వైయస్సార్ సిపి క్రమశిక్షణ కమిటి చైర్మెన్ శెట్టి పల్లే రఘు రామి రెడ్డి ను గజమాల సన్మానించున రెడ్యం సహోదరులు

**మైదుకూరు,జూన్21.అక్షరటైమ్స్:-** మైదుకూరు మాజీ శాసన సభ్యుడు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ మాజీ చేర్మెన్ , వైయస్సార్ సిపీ క్రమ శిక్షణ కమిటి చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి 81వ జన్మదినం సందర్భంగా శనివారం మైదుకూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గం పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పట్టుశాలువా కప్పి, గజమాలతో ఘునంగా సన్మానించారు. అనంతరం శెట్టిపల్లి రఘురామిరెడ్డికి కేక్ ను తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగారెడ్యం మాట్లాడుతూ దాదాపు 60 ఏళ్ళు తన రాజకీయ జీవితంలో మచ్చలేని నేతగా ఉన్నారని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## పుల్లారెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాల విద్యా సామాగ్రి పంపిణీ చేసిన కుమ్మరి సుమన్ దంపతులు



**కలసపాడు,జూన్20.అక్షరటైమ్స్:-** కలసపాడు మండలంలోని , పుల్లారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు చదువుతున్న 73 మంది విద్యార్థులకు కలసపాడు గ్రామ వాస్తవ్యులు "కుమ్మరి సుమన్ కుమార్ ధర్మపత్ని రాజేశ్వరి " 6200/- రూపాయలు విలువైన పలకలు, ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లు, మెండర్లు మొదలగు విద్యాసమాగ్రిని అందజేయడం జరిగింది. వీరి తరపున రాజేశ్వరి అన్నగారైన కల్లూరి శివకుమార్ ఈ విద్యాసామాగ్రిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ విధంగా విద్యాసామాగ్రిని అందజేసిన ఈ కుటుంబ సభ్యులకు పుల్లారెడ్డి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రమాదేవి మరియు ఉపాధ్యాయులు వై. నాగిరెడ్డి, ఎస్.వి. సత్యనారాయణ,కే.వి. భాస్కర్ రెడ్డి,బి. రాజేశ్వరి అభినందనలు మరియు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఖాతాల్లో రూ.3,125 కోట్ల పెట్టుబడి సాయం జమ

**అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల**

**హర్షం వ్యక్తం చేసిన జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి**



**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** రాష్ట్రవ్యాప్తంగా రైతాంగానికి ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే కూటమి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చిందని జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.3,125.47 కోట్లను నేరుగా జమ చేశారని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ కింద రూ.782.55 కోట్లను అందించిందన్నారు. సాగు సీజన్ ప్రారంభానికి ముందే ఈ నిధులు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) విధానం ద్వారా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధి చేకూరుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, భూమి సిద్ధీకరణ వంటి వ్యవసాయ అవసరాలకు ఈ సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి (బుజ్జి), సింగారెడ్డి ఆదిత్యారెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ప్రతిభా పురస్కారాలున అందించిన కడపజిల్లా డీఈఓ.శంషుద్దీన్





**పోరుమామిళ్ల,జూన్20.అక్షర టైమ్స్:-** పోరుమామిళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసిన డీఈవో శంషుద్దీన్.పోరుమామిళ్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను గడ్డం వెంకటరమణ, కమలమ్మ దంపతులు మొదటి బహుమతి 7116, ద్వితీయ బహుమతి 5116, తృతీయ బహుమతి 3116, ప్రతి పాఠశాల నుండి ముగ్గురిని ఎంపిక చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమ నిర్వాహకుడు గుండెబోయిన శ్రీనివాసులు, పోరుమామిళ్ల మండల ఎంఈఓ లు, ఓబులేసు, కొండిశెట్టి, కడప జిల్లా సెక్టోరియల్ అధికారులు విజయ భాస్కర్, జాఫర్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విజయ్ కుమార్ రెడ్డి, ఆరోగ్య రాణి, శివకుమార్, వెంకటయ్య, మల్లేశ్వరి, వెంకటసుబ్బమ్మ, జేమ్స్, కరిముల్లా, గురుమూర్తి, ఉపాధ్యాయులు బి.బాలరాజు, పి.రమణారెడ్డి, బొల్లు రామమోహన్, యు సుబ్రహ్మణ్యం, వాకా చంద్రశేఖర్, సివి రమణ, సుహాసిని, సిద్ధారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి, ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదు. అది కఠిన శ్రమ, పట్టుదల, నిరంతర సాధన వల్ల లభిస్తుందని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిభ అవార్డులు అందజేయడం ద్వారా వచ్చే సంవత్సరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరి

**యోగా గురువు యన్.దయాకర్**



**బద్వేల్,జూన్20.అక్షర టైమ్స్:** మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరని యోగా గురువు యన్. దయాకర్ తెలిపారు. జూన్ నెల 21వ తేదీ జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు వేడుకల్లో భాగంగా స్థానిక డాక్టర్ బి.జె.ఎస్.ఆర్ జూనియర్ కళాశాల నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువులు ఎన్నో సంవత్సరాలు నుంచి పాఠశాలల్లో యోగ నేర్పిస్తున్నటువంటి యోగా గురువు ఎన్ .దయాకర్ వారి శిష్యులు , కళాశాల విద్యార్థులు, మరియు కళాశాల లోని గురువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి మానసిక శారీరక సమస్యలు దృశ్యా యోగ అత్యవసమని ప్రతి ఒక్కరి యోగాసనం చేయాలని మానసికంగా దృఢంగా ఉండాలని దానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బిజివేముల వీరశేఖర్ రెడ్డి,లెక్చరర్స్ బి. గురవయ్య సుదర్శన్ ,జయసుబ్బారెడ్డి,రాయుడు,రమణమ్మ,మహేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ముగిసిన అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రక్రియ

**1010 సీట్లకు 836 మంది విద్యార్థుల ప్రవేశాలు**

**డైరెక్టర్ విజయ్ ప్రకాష్**






**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీ క్యాంపస్లో యూజీ-2026 అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారంతో విజయవంతంగా ముగిసిందని డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కౌన్సెలింగ్లో మొత్తం 1010 సీట్లకు గాను 836 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు ఆయన వెల్లడించారు. కౌన్సెలింగ్కు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యాంపస్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల పరిశీలన, సీట్ల కేటాయింపు తదితర ప్రక్రియలను అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో సజావుగా నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో నిర్వహిస్తున్న ఒంగోలు క్యాంపస్కు సంబంధించిన యూజీ-2026 అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ అకాడమిక్స్ డి. రమేశ్ కైలాష్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన ఎరిగేరి హై స్కూల్ విద్యార్థి శ్రీధర్




**కౌతాళం,జూన్20.అక్షర టైమ్స్:-** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఎరిగేరి విద్యార్థి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్),కర్నూలు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆరోగ్యానికి యోగ -- పాఠశాలలో యోగ" పోస్టర్ మేకింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పియం శ్రీ),ఎరిగేరికి చెందిన పదవ తరగతి విద్యార్థి వై.శ్రీధర్ విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వై. శ్రీధర్ కు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించారు. విద్యార్థి సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు, కౌతాళం మండలం విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు మరియు శ్రీమతి శోభారాణి హర్షం వ్యక్తం చేస్తూ, యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా రూపొందించిన పోస్టర్ విద్యార్థి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు పాల్గొని విద్యార్థిని అభినందించారు. విద్యార్థి విజయానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎరిగేరి విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ మరియు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## నూతన గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి



**కలసపాడు,జూన్20.అక్షరటైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గంలోని కలసపాడు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన పోకల మల్లేశ్వర రెడ్డి తమ నూతన గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి పాల్గొని, శ్రీ పోకల మల్లేశ్వర రెడ్డి కి మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## గోపవరం పల్లె లో సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ

**ఎమ్మెల్యే విజయమ్మ**

**బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి**



**కలసపాడు,జూన్20.అక్షరటైమ్స్:** కలసపాడు మండలం, గోపవరం పల్లె గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరుగుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో బద్వేల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు కె.విజయమ్మ మరియు నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ కె. రితేష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దల ఆత్మీయ ఆహ్వానం మేరకు శనివారం ఈ వేడుకకు విచ్చేసిన వీరికి గ్రామంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం ఆలయ అర్చకులు రమణయ్య స్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో విజయమ్మ, రితేష్ రెడ్డి పాల్గొని స్వామివార్ల తీర్థప్రసాదాలు, ఆశీస్సులు స్వీకరించారు. పూజా అనంతరం వారు భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఏపీ స్టేట్ డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు , కడప జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సీతా వెంకటసుబ్బయ్య , రంగసముద్రం ఎంపీటీసీ కల్వకురి రమణ ఆకుల చంద్రుడు , వెంకటేశ్వర్లు , వెంకటసుబ్బయ్య , కలసపాడు యువ నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి , మామిళ్లపల్లె మన్యం మల్లికార్జునరెడ్డి , లక్కాకుల వెంకటరామయ్య , రాచూరు నీటి సంఘం అధ్యక్షులు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి , తంబళ్లపల్లె గంగసాని వెంకటరెడ్డి , ఉమామహేశ్వర్ రెడ్డి , ఈగ సుబ్బారెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ మే రెడ్డి శ్రీనివాసలు రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జూన్20.అక్షర టైమ్స్:-** బద్వేల్ పట్టణంలోని తెలుగుగంగ కాలనీ రోడ్ లో ఉన్న కొండా వెంకట సుబ్బారెడ్డి,జయమ్మ ల కుమారుడు కొండా సిద్దారెడ్డి,సాయి చైతన్య ల వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# 12 వ పిఆర్సీని తక్షణం అమలు చేయాలి

**యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్**



**బద్వేల్,జూన్20.అక్షర టైమ్స్:-** ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 వ పిఆర్సీని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బకాయిలను, డిఏలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆయన కడపకు విచ్చేసిన సందర్భంగా కడపలోని ఓంశాంతి నగర్ నందు గల హోం స్టే నందు ఆ సంఘ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారని, అయితే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్యలను పరిష్కరించడాన్ని విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు అలాగే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 25 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నా పాలకులు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి ఆమోదం పొందినప్పటికీ కాలయాపనలో ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై ఉద్యోగులకు వైద్యం అందడం లేదన్నారు. నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వ అలసత్వం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహించాలని కోవడం తగదన్నారు. విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక చట్టం 23(1) సవరణకు కృషి చేయాలని కోరారు. చట్ట సవరణ జరిగే వరకూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ పరీక్షను, ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చెప్పకపోతే పోరాటానికి సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మనస్సు,బుద్ధిని ఏకం చేసేది యోగ

**విద్యార్థుల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన**

**కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి**






**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. మనస్సు మరియు బుద్ధిని ఏకం చేసేది యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. విద్యార్థులు యోగాను అలవర్చుకోవడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెంపొందించుకుని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. యోగా ద్వారా క్రమశిక్షణ, సానుకూల దృక్పథం, మానసిక ప్రశాంతత పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై మరింత అవగాహన కల్పించి, నిరంతరం శిక్షణ అందించేందుకు పాఠశాల కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు సునీల్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు దుకాణాల బహిరంగ వేలంలో 4దుకానాలను దక్కించుకున్న గోళ్ళ రాజేష్ సేవా సమితి సభ్యులు

**నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసేదిశలోనే 4దుకానాల వినియోగించనున్నాము : సమన్వయకర్త సీనియర్ రిపోర్టర్ నూర్ భాషా**

**గోళ్ళ రాజేష్ కు పూలమాలలు,శాలువాలులతో ఘణంగా సత్కరించి సంతోషం వ్యక్తం చేసిన మీడియా మిత్రులు**



**నంద్యాల,జూన్20.అక్షర టైమ్స్:-** పట్టణంలోని టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన పది దుకాణాలకు రెండవ విడత బహిరంగ వేలంపాట నిర్వహించారు. మార్కెట్ యార్డు జే.డి. ఆంజనేయులు సమక్షంలో మార్కెట్ యార్డ్ గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన కమిటీ సభ్యులు, అదికారులతో పాటు వేలంపాటలో పలువురు వ్యాపారస్తులు వేలం పాటలో పాల్గొన్నారు. ఈ నేపధ్యంలో నంద్యాల వాసి అయిన గోళ్ళ రాజేష్ సేవా సమితి సభ్యులు మరొకసారి రెండో విడత నిర్వహించిన బహిరంగ వేలం పాటలో వ్యవసాయ మార్కెట్ యార్డు కు సంబంధించిన నాలుగు దుకాణాలను వేలంపాటలో దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల వాసి అయిన ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గోళ్ళ రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు పెద్ద ఎత్తున గోళ్ళ రాజేష్ పై అభిమానంతో పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ ప్రేమను చాటుకుని అభినందనలు తెలియజేశారు. మీడియా మిత్రులు ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ తనమీద ఇంత అభిమానం చూపిస్తున్న మీడియా మిత్రులు అందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు గోళ్ళ రాజేష్ ఇలాగే ఎల్లప్పుడూ మీడియా మిత్రులందరి ప్రేమాభిమానాలు తనమీద ఇలాగే కలిగి ఉండాలని ఎల్లప్పుడూ కూడా మీడియా మిత్రులు అందరికీ మరింత సేవ చేసేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని గోళ్ళ రాజేష్ వారితో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేష్ కార్య నిర్వాహకులు సమన్వయకర్త సీనియర్ రిపోర్టర్ నూర్ భాషా మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ గోళ్ళ రాజేష్ మూడు సంవత్సరాలకుపైగా ఇప్పటివరకు ఎన్నో రకాల సేవ, సహాయ,ఆర్థిక,సహకారాలు అందిస్తూ వస్తున్నారని అదేవిధంగా విలేకరులకు అందరికి కూడా తన వంతు సహాయంగా గౌరవ ఆర్థిక సహకారం అందిస్తున్నారని ఇలా రానున్న రోజుల్లో మరిన్ని సేవా సహాయ సహకారాలు అందించేందుకు ప్రజలకు సహాయం చేసేందుకు మరింత చేరువయ్యేలా ఉండాలని ఉద్దేశంతో మార్కెట్ యార్డ్ రెండవ విడత బహిరంగ వేళల్లో నాలుగు దుకాణాలు దక్కించుకున్నట్టు ఈ నాలుగు దుకాణాలను కూడా వ్యాపారాలకోసం కాకుండా నంద్యాల నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేలా ఈ దుకాణాలను రానున్న రోజుల్లో వినియోగించుకోబోతున్నామని తెలిపారు. అదే విధంగా నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ కూడా గోళ్ళ రాజేష్ ని ఎప్పుడు ఆదరిస్తూ తమ ప్రేమాభిమానాలను అందిస్తూ ఆశీర్వదాన్ని అందిస్తూ ఉండాలని ఈ సందర్భంగా నూర్ భాషా తెలిపారు.

# స్వర్గధామం వైకుంఠ రథం కొరకు పదిలక్షల విరళం అందించిన నవయుగ కలియుగ దాణకర్ణడు గోళ్ళ రాజేష్



**నంద్యాల,జూన్20.అక్షర టైమ్స్:-** నంద్యాల 28 కిలో మీటర్ల చుట్టూ పరిధిలోని సంవత్సర కాలంలో ప్రతి అనాథ శవాల అంత్యక్రియల కొరకు పూర్తి ఖర్చు తానే భరించనున్న..గోళ్ళ రాజేష్.,పట్టణంలోని ప్రముఖ మధుమణి హాస్పిటల్ ఈ.ఎన్. టి. స్పెషలిస్ట్ డా. మధుసూథన్ ఆధ్వర్యంలో అత్యవసర సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్ స్వర్గధామం నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్, వారి కమిటీ సభ్యుల ఆద్వర్యంలో వైకుంఠ రథం కొరకు పది లక్షల రూపాయల విలువైన చెక్కును విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.మధుసూథన్ తో పాటు స్వర్గధామం కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. డా. మధుసూదన్ మాట్లాడుతు ఇంత పెద్ద మొత్తంలో స్వర్గధామం కు కేవలం ఒక్క వారం సహాయంలోనే ఇంత పెద్ద విరాళం వైకుంఠ రథం కొరకు పది లక్షల ఆర్థిక సహాయం సహాయం అందించిన నంద్యాల వాసి వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ కు కృతజ్ఞతలు, దన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కృష్ణమూర్తి, వసంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులైన్లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల,జూన్20.అక్షర టైమ్స్:** చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల పట్టణం బొగ్గులైన్ ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, ప్రభుత్వం అందించిన సదుపాయాల వినియోగం, చిన్నారులకు అందుతున్న సేవలు, పోషకాహార పంపిణీ విధానాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బొగ్గులైన్ అంగన్‌వాడీ కేంద్రంలో పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులను పాఠశాల విద్యకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నారులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఎదగాలంటే వారిని క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1663 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయని, ఈ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులకు పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించేందుకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ప్రభుత్వం ప్రత్యేకంగా యుటెన్సిల్స్ కిట్‌తో పాటు ఇండక్షన్ స్టవ్‌లను అందించిందన్నారు. ఇంధన పొదుపు, సురక్షిత వంట విధానాలను ప్రోత్సహించే దిశగా ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని అన్ని కేంద్రాల్లో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు పాలు, గుడ్లు, పోషకవిలువలు అధికంగా ఉన్న ఆహారాన్ని క్రమం తప్పకుండా అందిస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు. అంతేకాకుండా ఆటలు, పాటలు, ప్రాథమిక అభ్యాస కార్యక్రమాల ద్వారా పిల్లల్లో మానసిక, శారీరక వికాసాన్ని పెంపొందిస్తూ, ప్రాథమిక విద్యకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ కు వివరించారు.

# యోగాతో ఆరోగ్యం ధ్యానంతో ఆనందం

**యోగాంధ్ర కార్యక్రమం ద్వారా అవగాహన**

**ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ**




**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగాతో ఆరోగ్యం - ధ్యానంతో ఆనందం, నిత్యం యోగాతో - సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదాలతో కళాశాల విద్యార్థులు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మల్లేశ్వరమ్మ, చరిత్ర విభాగాధిపతి డా. బాలకొండ గంగాధర్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. నాగలక్ష్మి దేవి, రాజా రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేలా చర్యలు**

**సీఐ. టి. నరసింహులు**



**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రపరిచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు. అనంతరం పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని సీఐ నరసింహులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి భరోసా కిసాన్ సమ్మాన్ నిధి



**వేంపల్లె,జూన్20.అక్షర టైమ్స్:-** దేశంలోని రైతుల సంక్షేమానికి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకాలు భరోసాగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, రైతులతో కలిసి ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతగా రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది తొలివిడతగా రూ.5 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హత పొందిన రైతులందరికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. రైతులు పంటల సాగులో ఇబ్బందులు పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని, రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఖరీఫ్ పంటలను సాగు చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, సురేష్, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గండిక్షేత్రంలో పోటెత్తిన భక్తులు



**చక్రాయపేట,జూన్20.అక్షర టైమ్స్:-** రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు గండిక్షేత్రానికి చేరుకుని పాపాగ్ని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. గండిక్షేత్రానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామిల ఆధ్వర్యంలో స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ఆలయ అధికారులు తెలిపారు. అలాగే గండి క్షేత్రం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం ద్వారా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్, అధికారులు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు విడుదల




**గోస్పాడు,జూన్20.అక్షర టైమ్స్:-** గోస్పాడు మండలశీ కానాలపల్లి గ్రామము లో ""అన్నదాత సుఖీభవ - పి.ఎం. కిసాన్" 2026-27 మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమము నిర్వహించటమైనది. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పి.ఎం. కిసాన్ పథకం ద్వారా 20,000/- రూపాయలు అందిస్తుందని, ఇందులో భాగంగా 2026-27 సంవత్సరం మొదటి విడతగా 7000/-రూపాయలు జమ చేయడం జరిగిందని, ఈ నగదు రైతులు వారి వ్యవసాయ ఖర్చులకు ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా పంటలు సాగు చేయాలనీ, అందుకు గాను ప్రభుత్వ సూచనలు పాటించాలని, అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలిపారు, అలాగే ప్రభుత్వ సంక్షేమానికి చేపట్టవలసిన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి,గోస్పాడు మండల కన్వీనర్ తులసి రెడ్డి, దీబగుంట్ల సొసైటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి ,కానాలపల్లి టిడిపి నేతలు చంద్రశేఖర్ రెడ్డి, గోవిందరెడ్డి జిల్లెల్ల చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు,రైతులు పాల్గొన్నారు .